**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.08.2018.**

**<u>సెల్‌ఫోన్ దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష మరియు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.584/2013 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ గొల్లపూడి గ్రామానికి చెందిన వెన్నా బ్రహ్మారెడ్డిపై ది.28.08.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి 3 నెలల జైలు శిక్ష మరియు రూ.200/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

విచారణలో... విజయవాడ గొల్లపూడి గ్రామానికి చెందిన వెన్నా బ్రహ్మారెడ్డి చెడు వ్యసనాలకు బానిసై సులబంగా డబ్బు సంపాదించేందుకు సెల్‌ఫోన్ దొంగతనం చేయాలనుకుని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో ది.29.8.13న గేట్‌వే హోటల్‌లో రాజస్థాన్‌కు చెందిన హనీష్ గట్టాని అనే వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను సోఫాలో ఒక ప్రక్కన పెట్టగా పైన పేర్కొన్న నిందితుడు సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది. జరిగిన చోరీపై బాధితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి న్యాయ స్థానంలో ఏపిపి శ్రీమతి ఆర్.గీత గారి వాదనల మేరకు నిందితుడైన వెన్నా బ్రహ్మారెడ్డిపై నేరం రుజువు కావడంతో అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరి గారు ది.28.8.18న నిందితుడికి 3 నెలల జైలు శిక్ష మరియు రూ.200/-ల జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

---xx---